www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
శనివారం, డిసెంబర్ 28, 2024 | సంపుటి-1 సంచిక-17 పేజీలు - 4

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు
# ఘన నివాళి



భారతదేశ ఆర్థికవేత్త, గొప్ప సంస్కర్త, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పలువురు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. మఉమ్మడి జిల్లా నుండి మన్మోహన్ సింగ్ భౌతిక కాయానికి మంత్రి దామోదర రాజనర్సింహ్మా, సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి నివాళులు అర్పించారు.
– (సిరిన్యూస్ – నెట్‌వర్క్ )

3

# పెరిగిన క్రైమ్ రేట్
## గతేడాదితో పోలిస్తే ఐదు శాతం రెట్టింపు

- సంగారెడ్డి జిల్లాలో 7,563 కేసులు నమోదు
- గతంకంటే 327 కేసులు అధికం
- మహిళలు, చిన్నారుల పై అఘాయిత్యాలు
- అధికమైన హత్యలు, దోపిడీలు, దొంగతనాలు
- సైబర్ ఆర్థిక నేరాలు.. భారీగా నగదు ఫ్రీజ్
- పెరిగిన రోడ్డు ప్రమాదాలు.. తగ్గిన మరణాలు
- 2024 పోలీస్ వార్షిక నివేదిక

వివరాలు 4లో



విడుదల చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి టౌన్, (సిరిన్యూస్): సంగారెడ్డి జిల్లాలో క్రైం రేట్ గతేడాదితో పోలిస్తే ఈసారి ఐదు శాతం పెరిగాయి. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలు, కిడ్నాప్ లు, దాడులు, ఆర్థిక నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, సైబర్ క్రైమ్ కేసులు భారీగా పెరిగాయి. సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం వార్షిక నేర నివేదికపై ఎస్పీ చెన్నూరి రూపేష్ వివరాలు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలో 2024లో 7563, 2023 సంవత్సరంలో 7236 కేసులు నమోదైనాయి.. గత ఏడాది 2023తో పోలిస్తే ఈ సంవత్సరం ఐదు శాతం పెరిగిందన్నారు.

## బాధిత కుటుంబాలకు
# కాంగ్రెస్ పార్టీ భరోసా

- మృతి చెందిన ఇరు కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయం
- రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

4







# డబ్బులిస్తేనే
# రైట్ రైట్!
## చిరాగ్‌పల్లి చెక్‌పోస్టులో అవినీతి లీలలు

- టార్గెట్ల ముసుగులో వసూళ్ల దందా
- వాహనాల తనఖీలు అంతంత మాత్రమే
- మారుతున్న పాలసీలతో చెక్ పోస్టుల మనుగడ కష్టమే
- వాహనాల ఫిట్నెస్ దేవుడెరుగు.. సామర్థ్యానికి మించి వాహనాల్లో సరుకు రవాణా

వివరాలు 2లో

అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణ, దొంగ చాటున నిషేదిత వస్తువుల సరఫరాను కట్టడి చేయడానికి వీలుగ ప్రభుత్వ యంత్రాంగం సరిహద్దుల్లో (బార్డర్) చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనఖీల చర్యలకు ఉపక్రమించింది. ఈ ప్రాంతాల్లో పనిచేసే కొందరు అధికారులు టారెట మాటున మొక్కుబడిగా తనఖీలు చేస్తూ అవినీతికి తెరలేపుతున్నారనే విమర్శలున్నాయి. ఇందుకు సరిగా సంగారెడి జిల్లా జహీరాబాద్ మండలంలోని చిరాగ్ పేల్లి–మాడి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఆర్టీఏ చెక్ పోస్టు పనితీరును ఉదహరించ వచ్చు. ఉన్నతాధికారులు గానీ, ఏసీబీ అధికారులు గానీ సరిహద్దు చెక్ పోస్టులో జరిగే అవినీతి దందాపై దృష్టి పెట్టడం లేదు.. ఇదే అదునుగా అందిన కాడికి దండుకుంటూ కోట్లకు పడగెత్తుతున్నారు. దీంతో ఆ చెక్ పోస్ట్ వద్ద అవినీతి రాజ్యమేలుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులపై దృష్టి సారించి ప్రభుత్వ ఆదానికి గండి కొట్టకుండా.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలనీ డిమాండ్ వినిపిస్తుంది.
(జహీరాబాద్ – సిరిన్యూస్)





- చిరాగ్‌పల్లి చెక్‌పోస్టులో అవినీతి లీలలు
- టార్గెట్ల ముసుగులో వసూళ్ల దందా
- వాహనాల తనఖీలు అంతంత మాత్రమే
- మారుతున్న పాలసీలతో చెక్ పోస్టుల మనుగడ కష్టమే
- వాహనాల ఫిట్నెస్ దేవుడెరుగు
- సామర్థ్యానికి మించి వాహనాల్లో సరుకు రవాణా

# డబ్బులిస్తేనే రైట్ రైట్!




(జహీరాబాద్-సిరిన్యూస్)

అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణ, అనుమతులులేని వాహనాల రాకపోకలు, ఫిట్నెస్ లేని వాహనాల గుర్తింపు, దొంగ చాటున నిషేదిత వస్తువుల సరఫరాను కట్టడి చేయడానికి వీలుగ ప్రభుత్వ యంత్రాంగం సరిహద్దుల్లో (బార్డర్) చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనఖీల చర్యలకు ఉపక్రమించింది. ఉన్నతాధికారులు విధించే టార్గెట్లను దృష్టిలో పెట్టుకుని అక్రమంగా వసూళ్ల కు తెరలేపుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. సరిహద్దు (చెక్ పోస్టుల్లో ) ప్రాంతాల్లో పనిచేసే కొంందు అధికారులు టార్గెట్ల మాటున మొక్కుబడిగా తనఖీలు చేస్తూ అవినీతికి తెరలేపుతున్నారనే విమర్శలున్నాయి. ఇందుకు సరిగ్గా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని చిరాగ్ పల్లి-మాడ్గి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఆర్టీఏ చెక్ పోస్టు పనితీరును ఉదహరించ వచ్చు. దీంతో ఆ చెక్ పోస్ట్ వద్ద అవినీతి రాజ్యమేలుతుంది. వాహనాల తనఖీలు తదితరాలను సంబంధించిన అధికారులు పక్కన బెట్టి వసూళ్లే లక్ష్యంగా కొనసాగిస్తున్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. కొందరిని



మచ్చిక చేసుకుంటే సరిపోతుందని భావిం చి కొందరు అధికారులు రెట్టింపు స్థాయిలో వసూ ళ్లకు పాల్పడుతు న్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు గానీ, ఏసీబీ అధికారులు గానీ సరిహద్దు చెక్ పోస్టులో జరిగే అవినీతి దందాపై దృష్టి పెట్టకపోవడంతో ఎంత వసూలు చేశాం, ఎంత తీసు కు వెళ్తున్నామనే ఆలోచనలే అక్కడ పనిచేసే అధికారుల మెదడుకు పదును పెడుతున్నాయి. బార్డర్ చెక్ పోస్టు కావడంతో సరిహద్దు దాటాలంటే తప్పకుండ వాహనానికి సంబంధించిన పత్రాలను చూపించాల్సి ఉంటుందని వాహనదారులు, డ్రైవర్లు పేర్కొంటున్నారు.

## రెండు వేల పైచిలుకు వాహనాల రాకపోకలు...

చెక్ పోస్టు మీదుగా ప్రతి రోజూ సుమారు రెండు వేల పైచిలుకు వాహనాల రాకపోకలు ముంబాయి, తదితర ప్రాంతా లకు వెళ్లే 65వ నెంబరు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఆర్టీఏ చెక్ పోస్ట్ మీదుగా ప్రతిరోజు వెళ్తుంటాయి. వాహనాలు రాష్ట్ర సరిహద్దులు దాటుతున్న నేపథ్యంలో ప్రతి వాహనానికి సంబంధించిన అనుమతులు, ఫిట్నెస్, ఓవర్ లోడు తదితరాలను ఆర్టీఏ చెక్ పోస్టులో పనిచేసే అధికారులు తనఖీలు చేయాల్సి ఉంటుంది. అయితే వాహనదారులు అధికారికంగా కొంత, అనధికారికంగా మరి కొంత చెల్లించి రశీదుల (అనుమతి పత్రాల)ను తీసుకుని వారి వారి వాహనాలను తీసుకెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా ప్రభుత్వం విధించిన టార్గెట్ ను దృష్టిలో పెట్టుకుని అక్కడ పనిచేసే అధికారులు అడ్డదిడ్డంగా వసూలు చేస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## కొరవడిన ఉన్నతాధికారుల నిఘా...

ఇలావుండగా చెక్ పోస్ట్ ద్వారా క్షేత్ర స్థాయి మొదలుకుని ఉన్నతస్థాయి అధికారుల వరకు తరుచూ మాముళ్లు అందుతున్న నేపథ్యంలో ఆ అధికారులు కూడా చెక్ పోస్టు పనితీరును పరిశీలించక పోవడం, ఆకస్మిక తనఖీలు చేపట్టక పోవడంతో దండుకోవడానికి అడ్డాగా మారింది. దీంతో విధులు చేపట్టే అధికారులు అక్రమ వసూళ్లకు తెరలేపుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం చేస్తున్నారు. కాగా చెక్ పోస్టుల్లో విధులు చేపట్టాలన్నా సంబందిత అధికారులకు ఎంతో కొంత ముట్టజెప్పితేనే ఇక్కడ విధులు చేయాల్సి వస్తుందని పలువురు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఎత్తివేసే దిశగా ఆర్టీఏ చెక్ పోస్టులు...

ఒకే దేశం, ఒకే పన్ను అనే నినాదాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టుల ఎత్తివేతకు ఉపక్రమిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని చిరాగ్ పల్లి చెక్ పోస్టును కూడా ఏక్షణమైనా ఎత్తివేయవచ్చని, అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశాలు ఉన్నాయని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. మార్పులు చేసే దిశగా ప్రభుత్వ యంత్రాంగం కసరత్తులు ప్రారంభిస్తున్నట్లు సమాచారం. దీంతో తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న అలంపూర్, అదిలాబాద్, క్రిష్ణ, బోరంచ, కోధాడ, జహీరాబాద్, తదితర చెక్ పోస్టులు ఎత్తివేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. గత నాలుగైదేళ్ళ క్రితం వాణిజ్య పన్నుల చెక్ పోస్ట్ లను ఎత్తివేసిన విషయం తెలిసిందే. అంతా ఆన్ లైన్ విధానంతోనే పన్నుల చెల్లింపులు, అనుమతులు జరుగుతున్నందున సిబ్బంది కుదింపు, తక్కువ ఖర్చుతో ఎక్కువ టార్గెట్ ల సాధనవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతమైతే చెక్ పోస్ట్ లో పనిచేసే అధికారులకు నెలకు వారి వారి స్థాయిని బట్టి పెద్దమొత్తంలో టార్గెట్ లైతే ఇచ్చారు. ఓవైపు టార్గెట్ ల సాధనలో నిమగ్నమైన అధికారులు తనిఖీలపై ప్రధాన దృష్టిని పెట్టడంతో వాహనదారులకు వేధింపులు కూడా అధికమయ్యాయంటూ వాహనదారులు వాపోతున్నారు.

# టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి

- మున్సిపల్ కౌన్సిలర్ దేమె యాదగిరి




**రామాయంపేట, డిసెంబర్ 27 (సిరిన్యూస్) :** టీబీ వ్యాధిని సమూలంగా నిర్మూలించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దేమె యాదగిరి తెలిపారు. వంద రోజుల కార్యాచరణను చేపట్టుటకు రామాయంపేట పట్టణంలోని 6వ వార్డులోని ప్రజలకు శుక్రవారం రోజున పరీక్షలు నిర్వహించి, శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించే కార్యక్రమాన్ని వార్డ్ కౌన్సిలర్ దెమె యాదగిరి ప్రారంభించడం జరిగింది. టీబీ వ్యాధి గ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు.. ప్రభుత్వం ప్రత్యేకించి వైద్యరంగంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పాటుపడుతుందని యాదగిరి తెలిపారు. కార్యక్రమంలో టీబీ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారికి మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్, ఎంపీహెచ్ఏ రాజేంద్ర కుమార్, ఆశా వర్కర్లు ,ప్రజలు పాల్గొన్నారు.



# జీ స్టోర్ సూపర్ మార్కెట్ ప్రారంభం

**రామాయంపేట, డిసెంబర్ 27(సిరిన్యూస్)** రామాయంపేట పట్టణంలో శుక్రవారం రోజు సిద్దిపేట చౌరస్తా కామారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జీ స్టోర్ సూపర్ మార్కెట్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన సూపర్ మార్కెట్ లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీ స్టోర్ సూపర్ మార్కెట్ యజమాన్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు దాకి స్వామి. పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్. కంభంపాటి విప్లవ కుమార్. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**రామాయంపేట, డిసెంబర్ 27(సిరిన్యూస్)** రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 18వ మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గౌరి గారి మల్లారెడ్డి గురు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి, స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, గురు స్వామీ. మర్కు నగేష్ గురుస్వామి. దారం నాగరాజు, ఉదయ్, కృష్ణమూర్తి, శ్రీనివాస్ గౌడ్, భరత్ కుమార్ (బాలు) అర్చకులు కపిల్ శర్మ, అమిత్ మిశ్ర తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారనీ గురు స్వామి మల్లారెడ్డి తెలిపారు.. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



## సంగారెడ్డిలో..

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల టీజీఐఐసీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డిలో నివాళులు అర్పించారు. దేశం ఒక్క గొప్ప నాయకున్ని కోల్పోయిందన్నారు. ఆర్థిక సంస్కరణలు చేసిన గొప్ప వ్యక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్ కిరణగౌడ్, మహేష్, శ్రీకాంతగౌడ్, సదాశివపేట పార్టీ అధ్యక్షుడు సిద్దన్న, కౌన్సిలర్లు నాగరాజ్, సోహేల్, నాయకులు కసిని రాజు ,చిత్తరి యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాళి..

సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన మహా జ్ఞాని మన్మోహన్ సింగ్ అని, ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలను అమలు చేసి దేశం అభివృద్ధి పథంలో నడవడానికి పునాదులు వేశారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. 2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా మన్మోహన్ భారతదేశ ప్రగతికి తోడ్పడ్డారని, పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు.

## గొప్ప ఆర్థిక పితామహున్ని కోల్పోయింది. : జగ్గారెడ్డి

దేశం ఒక గొప్ప ఆర్థిక పితామహుడిని,క్రమశిక్షణ కలిగిన నాయకుణ్ణి కోల్పోయిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళులు అర్పించారు. దేశ వ్యాప్తంగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు, విప్లవాత్మకమైన పథకాలు తీసుకువచ్చిన నేత మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఆయన జీవితం దేశానికి ఆదర్శమని, ఈ దేశానికి తీరని లోటు ఆయన మరణమని ఆవేదన వ్యక్తం చేశారు.



## దేశానికి తీరని లోటు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు పట్టణం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, సంజీవరెడ్డి, ఉపేందర్ రెడ్డి, సురేందర్ గౌడ్, ఐలేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మన్మోహన్ సింగ్ : దేవీప్రసాదరావు

ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో, జిడిపి వృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషించారని ఆయన మృతికి దేశానికి తీరని లోటని మాజీ కార్పోరేషన్ చైర్మన్ దేవీప్రసాదరావు తెలిపారు. యూపీఏ ప్రభుత్వంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టారు ఆర్టీఐ, ఉపాధి హామీ పథకం వంటి పథకాలను ప్రవేశపెట్టడంలో ఆయన పాత్ర చాలా కీలకమైనదన్నారు.



## గొప్ప ఆర్థికవేత..: నీలం మధు

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని, ఆయన గొప్ప ఆర్థిక వేత్తని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు గౌడ్, సీతారాం, నరసింహ, రామకృష్ణ, మాణిక్ రావు, శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్ ,గణేష్, రాము, బిక్షపతి, వెంకటేశ,నర్సింలు, ఎల్లయ్య, సురేష్, శ్రీకాంత్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెదక్‌లో...

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు వేర్వేరుగా సంతాపం వ్యక్తం చేశారు. అలాగే మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ ఆర్బీఐ గవర్నర్ గా, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా, రాజ్యసభ లో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశారన్నారు. మన్మోహన్ సింగ్ భారత దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చారన్నారు. భారతదేశం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రామాయంపేటలో...

రామాయంపేట పట్టణంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల నివాళులర్పించారు. మెదక్-రామాయంపేట చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటా



నికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత మానవతావాది అయిన మన్మోహన్ సింగ్ ఆధునిక భారతదేశానికి నిజమైన నేతల్లో ఒకరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్, రమేష్ రెడ్డి, యుగంధర్, నాగులు, అల్లాడి వెంకటి, చింతల స్వామి, కంభంపాటి విప్లవ కుమార్, కౌన్సిలర్లు దేమే యాదగిరి, సుందర్ సింగ్, చిలుక గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెల్దుర్తిలో...

భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి వెల్దుర్తి మండల కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అవుసుల మల్లేశం చారి, మాజీ మండల ఉపాధ్యక్షుడు అంగడిపేట సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మండల నాయకులు నరేందర్ రెడ్డి, శేఖాగౌడ్, శ్రీశైలం, దుర్గాగౌడ్, శేఖర్ గౌడ్, అంజాగౌడ్, యాదగిరి, ముక్తాబాయి పాల్గొన్నారు.



## చేగుంటలో..

చేగుంట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, ముజామిల్, దుబ్బాక యూవజన ఉపాధ్యక్షులు బోలా ప్రశాంత్, మండల యూత్ ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఆందోల్‌లో..

ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు శివరాజ్, శివశంకర్, సురేందర్ గౌడ్, చిట్టిబాబు, రేఖ ప్రవీణ్, తిరుమల హరికృష్ణ గౌడ్,

### రావి ఆకుపై మన్మోహన్ సింగ్ చిత్రం
### లీఫ్ ఆర్టిస్టు శివకుమార్ నివాళి



**నారాయణ ఖేడ్, డిసెంబర్ 27(సిరి న్యూస్)** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రావి ఆకుపై మన్మోహన్ సింగ్ చిత్రాన్ని చిత్రీకరించి నారాయణఖేడ్‌కు చెందిన లీఫ్ ఆర్టిస్టు శివకుమార్ నివాళి అర్పించారు. ఆర్థికవేత్తగా, ఆర్బీఐ గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ అందించిన సేవలను మరువలేనివని తెలిపారు



దుర్గేష్, రంగా సురేష్, పిట్ల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తోట్ల రామకృష్ణ, చైర్మన్ మల్లయ్య, మార్క్ ఫెడ్ చైర్మన్ శేరి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుడుము యాదయ్య, గోహేరా బాయ్, శేఖర్, డాకూరి నాగరాజు, మధు, రాజు, షేక్, శ్రీనివాస్, వినోద్, అంజి పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో..

నారాయణాఖేడ్ లో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, నాగల్గిద్దా మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్,మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, రూప్ షింగ్, నాగల్గిద్దా మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్, నారాయణ రెడ్డి,pacs డైరెక్టర్ బస్వారాజ్, యునుస్, సురేష్ పటేల్, గంగయ్య స్వామి, కాలేద్, కొండల్ రెడ్డి, మూఢ శ్రీను, వైజనాథ్ పటేల్, కేశ్వర్ రాజు, సర్దార్ నాయక్,దత్తు రెడ్డి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## శివంపేటలో...



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి మండల కేంద్రంలో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, కందికొండ అశోక్, ఉష గౌని శంకర్ గౌడ్, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ వెంకటేష్, సూర్యం చౌహాన్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం

### నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, డిసెంబర్ 27(సిరిన్యూస్)** పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ గారు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా చికిత్స చేసుకుని కొడకంచి లోని తన నివాసానికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకుని అతని ఇంటికి వెళ్లి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేశారు, చికిత్స చేసుకుని వచ్చిన వడ్డే కృష్ణ తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు గౌడ్, సీతారాం, నరసింహా, రామకృష్ణ, మాణిక్ రావు, శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్, గణేష్, రాము, బిక్షపతి, వెంకటేశ్, నర్సింలు, ఎల్లయ్య, సురేష్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ భరోసా

- మృతి చెందిన ఇరు కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయం
- రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**కొల్చారం, డిసెంబర్ 27(సిరిన్యూస్)** కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన నవీన్, ప్రసాద్ కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు భరోసానిచ్చారు. మృతి చెందిన ఇరు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, రాష్ట్ర నాయకులు సుప్రభాతారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి అంజనేయులుగౌడ్, శంకర్, పబ్బతి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం, నాయకులు నర్సాపూర్ శ్యామ్ కోళ్ల సత్యం పాల్గొన్నారు.



# పెరిగిన క్రైమ్ రేట్

- గతేడాదితో పోలిస్తే 5 శాతం రెట్టింపు..
- జిల్లాలో 7,563 కేసులు నమోదు
- గతంకంటే 327 కేసులు అధికం
- వార్షిక నేర నివేదిక వెల్లడించిన జిల్లా ఎస్పీ రూపేష్




**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 27(సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయం లో శుక్రవారం నాడు వార్షిక నేర నివేదికపై ఎస్పీ చెన్నూరి రూపేష్ వివరాలు వెల్లడించారు. 2024వ సంవత్సరం చాలా ప్రశాంతంగా గడిచిందని చెప్పుకొచ్చారు .సంగారెడ్డి జిల్లా పరిధిలో అన్ని పండగలు ప్రశాంతంగా ముగిసాయి. హోంగార్డ్ నుండి ఎస్సైలు , సిఐలు,సెంట్రల్ క్రైమ్ డిపార్ట్మెంటు , టాస్క్ ఫోర్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, అడిషనల్ ఎస్పీ ల వరకు అందరూ కష్టపడ్డారన్నారు. వారందరికీ అభినందలు తెలియజేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు కూడా ప్రశాంతంగా పూర్తిచేసి విజయవంతంగా పూర్తి చేశామన్నారు. జిల్లాలో 2024 సంవత్సరంలో సంగారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలో 2024 లో 7563, 2023 సంవత్సరంలో 7236 కేసులు నమోదైనాయి, గత ఏడాది 2023 తో పోలిస్తే ఈ సంవత్సరం ఐదు శాతం పెరిగిందన్నారు. 55 మర్డర్ కేసులు, ఆస్తికోసం చేసిన హత్యలు 10, అపహరణ చేసి చేసినవి 88 , రేప్ కేసులు 131 నమోదయ్యాయి. హత్యలు గత ఏడాది కంటే నాలుగు శాతం పెరిగినవి. ఆస్తికోసం గత ఏడాది కంటే 100% పెరిగినవి అపహరణాలు గత ఏడాది కంటే 83% పెరిగినవి. అత్యాచారాలు గత ఏడాది కంటే 31 శాతం పెరిగినవి.ఈ సంవత్సరం సాధారణ దొంగతనాలు 639 రాత్రిపూట దొంగతనాలు 215 పగటి పూట 46 కేసులు కేసులు నమోదైనాయి, గొలుసు దొంగతనాలు 21 గా నమోదయ్యాయి. బందిపోటు దొంగతనాలు గత ఏడాదితో సమానంగా రిపోర్ట్ అయినవి అన్నారు. దోపిడీలు గత ఏడాది కంటే 112% పెరిగినాయి అన్నారు. పగటి దొంగతనాలు గత ఏడాది కంటే 16% తగ్గినయని తెలిపారు. దొంగలించ బడిన సొత్తు 7.55.31071.0/- రికవరీ 49% శాతం పెరిగింది. 2023 సంవత్సరంలో దొంగలించబడిన సొత్తు 7.03.16.705.00/- రికవరీ 26% సోత్తు రికవరీ చేయడం జరిగిందని అన్నారు. దొంగతనం కేసులో రికవరీ సొత్తు గత ఏడాదితో పోలిస్తే ఎక్కువ శాతం పెరిగింది. జీవిత ఖైదీ కేసులు 2024 లో 12 మందికి నమోదయ్యాయి. రోడ్డు ప్రమాదాలు 913 కాగా రోడ్డు ప్రమాదంలో గత ఏడాదితో పోలిస్తే మూడు శాతం పెరిగింది. రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 11 శాతం తగ్గింది. వాహనాల తనిఖీల్లో కేసులు 2024 సంవత్సరంలో 1,94,888 నమోదు చేశారు. వాటికి జరిమానాలు 7,78,47,962 వాహన తనిఖీ సమయంలో జరిమానా విధించడం జరిగిందన్నారు. 2024లో వాహన తనిఖీల సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ 8676 కేసులు నమోదు చేసి 1,13,50,293/రూపాయలు జరిమానా విధించడం జరిగింది. 65 వ్యక్తులకు జైలు శిక్ష పడింది. చీటింగ్ కేసుల విషయానికొస్తే చీటింగ్ కేసులు గత ఏడాదికి పోలిస్తే 15% తగ్గినవి నమ్మక ద్రోహం కేసులు గత ఏడాదికి పోలిస్తే 22 శాతం తగ్గినవి ఎలాంటి నకిలీ నోట్లు కేసులు నమోదు కాలేదు. వరకట్నం కోసం హత్యలు 0% వరకట్న వేధింపు వల్ల చనిపోయిన వారు 6 మంది ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన సంఖ్య 8 రెండవ పెళ్లిళ్లు చేసుకోవడం 5 భర్త వేధింపులు 131 స్త్రీ ల హత్యాలు 17 నమోదు మానభంగం కేసుల 131 అపహరణ కేసులు 75 స్త్రీలను అవమానపరచడం 98 షీ టీం కౌన్సిలింగ్ కేసులు 24 చీటింగ్ కేసులు 3గా నమోదయ్యాయి.ఇక మిస్సింగ్ కేసులు వివరాలోకి వెళ్తే 2024లో కిడ్నాప్ కి గురైన మహిళలు కేసులు నమోదైన సంఖ్య 802 పురుషులు 420 మహిళలు 477 మొత్తం 897 వారి ఆచూకీ కనుగొనబడిన వ్యక్తులు మహిళలు 765 పురుషులు 352 వ్యక్తుల ఆచూకీ కనుగొన్నామన్నారు. పేకాట కేసుల్లో 2024 లో 105 కేసులు నమోదయ్యాయి సీజ్ చేసిన నగదు 21,33,295.00 రూపాయలు మట్కా కేసులు 13 సీజ్ చేసిన నగదు 7,36,030.00 రూపాయలు . గంజాయి కేసులో అరెస్ట్ చేయబడ్డ వ్యక్తులు 2023 లో 33 2024లో 79 మంది వ్యక్తులు అరెస్ట్ చేయబడ్డారు. వీరి ద్వారా గత ఏడాది 1147 కిలోల ఎండు గంజాయి సీజ్ చేశారు. 2024లో 508.71 కిలోల ఎండు గంజాయి సీజ్ చేశారు . నల్లమందు ఆల్ఫోజోలం హెరయిన్ వంటివి 14,038 కిలోలు సిట్ చేశారు . గత ఏడాది 36.5 కిలోలు సీజ్ చేశారు.మొత్తం 522.748 కిలోలు సీజ్ చేసినట్లు చెప్పారు.అక్రమ రేషన్ పిడి ఎస్ కేసులు గత ఏడాది 6645 క్వింటాలు 66 కేసులు 2024లో 15139, క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని 85 కేసులు నమోదు చేశారు. ఇసుక అక్రమ రవాణా 2023లో 23 కేసులు 2024లో 45 కేసులు నమోదు చేశారు. సైబర్ క్రైమ్ కేసులు 2023లో 323 2024 లో 793 బైండోవర్ కేసెస్ 2024 లో 200936 కేసులు నమోదు చేయగా రిమాండ్ కి తరలించిన వారి సంఖ్య 5074 జిల్లాలో సీసీ కెమెరాలు ప్రారంభించినవి 6872 2023లో 739 మొత్తం 7611 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.లోక్ అదాలత్ లో కేసులు 2024లో 1845 కేసులను పరిష్కరించారు. జిల్లా పోలీస్ సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని సిబ్బంది వెల్ఫేర్ విషయంలో దర్బార్లు ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం జరిగిందన్నారు. నూతన కానిస్టేబుల్స్ కు వీక్లీ పెరేడ్ నిర్వహిస్తూ వివిధ విభాగాల గురించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లాలో శాంతి భద్రతల కొరకు ఎల్లప్పుడూ పోలీస్ లు అండగా ఉంటారని అదేవిధంగా ఏదైనా సమస్య ఉంటే టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచనలు ఇస్తూ రానున్ననూతన సంవత్సరం ప్రజలందరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.




## కిష్టాపూర్ ఘటనకు ప్రభుత్వానికిదే బాధ్యత

- ప్రతి కుటుంబానికి రెండు కోట్ల పరిహారం ఇవ్వాలి
- బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**కొల్చారం(మెదక్), డిసెంబర్ 27 (సిరి న్యూస్)** మెదక్ జిల్లాలో సీఎం పర్యటనకు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల వల్ల కిష్టాపూర్ గ్రామానికి చెందిన నవీన్, ప్రశాంత్ విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించి, ఒక్కో కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం అందించాలని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నాయకులు వాల్దాస్ మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం వారు బాధిత కుటుంబాలను పరామర్శించి మాట్లాడారు. ప్రతి 15 మీటర్లకు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పొలాల వద్దకు వెళ్తున్న 132 కెవి లైన్స్ సమీపంలో ఉండడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారని తెలిపారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి బాధితులకు ఒక్కొక్కరికి రూ.2 కోట్ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ గౌడ్, రాజు పాల్గొన్నారు.

## కంకర వేశారు.. తారు మరిచారు

**ఝరాసంగం, డిసెంబర్ 27(సిరి న్యూస్):** ఝరాసంగం మండల పరిధిలోని ఈదులపల్లి తారు రోడ్డు వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈదులపల్లి దిగ్వాల్ మధ్యలో చిన్న కటింగ్ దగ్గర మూలమలుపులో గుత్తేదారు కంకర పరిచి వదిలివేయడంతో మెదపల్లి, ఈదులపల్లి, దేవరంపల్లి గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు రావడం కష్టంగా మారిందని అయ గ్రామాల చెందిన ప్రజలు తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి తారు రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని అయ గ్రామల ప్రజలు కోరుతున్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# మిస్టరీగా ఎస్ఐ సాయికుమార్ డెత్

- చెరువులో మృతదేహం లభ్యం
- కొల్చారంలో విషాదఛాయలు
- చదువుల్లో చురుకు..
- పోస్టల్, ఎస్ఐ ఉద్యోగాలు
- ఎస్ఐ ఉద్యోగం వైపే మొగ్గు
- బాబాయిని స్ఫూర్తిగా తీసుకున్న సాయి
- సంఘమిత్ర యువజన సంఘం పనులకు చేదోడు వాదోడుగా..


















**కొల్చారం డిసెంబర్, 27(సిరి న్యూస్)**

కొల్చారం గ్రామానికి చెందిన ఎస్సై, సాతెల్లి సాయికుమార్, మృతి చెందడంతో కొల్చారంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సాయికుమార్, 2007 – 08 మండల కేంద్రమైన కొల్చారంలో పదవ తరగతి పూర్తి చేసి, 2010 వరకు మెదక్ సిద్ధార్థ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసినారు, అనంతరం 2010 నుండి 2014 వరకు, సంగారెడ్డి డివిఆర్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసి కానిస్టేబుల్ ఎగ్జామ్ లో పాస్ అయి.. ఆరు నెలల పాటు శిక్షణ పొందినాడు. అప్పుడే ఎస్సె ఎగ్జామ్ ప్రిపేర్ కావడం మొదలు పెట్టారు. దీనికి తోడు పోస్టల్ డిపార్ట్మెంట్లో కూడా జాబ్ రావడం, దానిపై ఇంట్రెస్ట్ లేకపోవడంతో.. బాబాయ్ లక్ష్మీనారాయణ కానిస్టేబుల్ కావడం, జిల్లా ఎస్పీ రైటర్ గా పని చేస్తూ ఉన్నారు. బాబాయి స్ఫూర్తిగా తీసుకొని.. బాబాయ్ ప్రోత్సహించడంతో, 2018 సంవత్సరంలో ఎస్సె జాబుకు అర్హత పొంది, మెదక్ జిల్లాలో మూడో ర్యాంకు సాధించి, కామారెడ్డి జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. అంతకుముందు పదవ తరగతి ముగిసిన తర్వాత.. సంఘమిత్ర యువజన సంఘంలో.. క్రియాశీలకంగా పనిచేసేవారు. సంఘం చేస్తున్న పనులకు చేదోడు వాదోడుగా ఉంటూ గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నాడు. ఈ నేపథ్యంలో టెన్త్ ఇంటర్ బిటెక్ పూర్తి కావడం చక్కగా జరిగిపోయాయి. 2018 ఎస్ఐ జాబ్ పొందిన తర్వాత, వివాహం కాగా కుమారుడు శ్రేయాన్ (4) జన్మించారు. ఈ నేపథ్యంలో బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ.. 11:30 సమయంలో బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో, తన సిగ్నల్ మల్లారెడ్డి చెరువులో లభ్యం కావడంతో, గజ ఈతగాల్ల సహాయంతో వెతకగా.. బుధవారం ఉదయం మృతుని డెడ్ బాడీతో పాటు మరో కానిస్టేబుల్ మహిళ శృతి, సొసైటీ ఆపరేటర్ మృతదేహం లభ్యం కావడంతో ఏంటి మిస్టరీ అని గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు చర్చించుకుంటున్నారు. గ్రామంలో సాయికుమార్ కు మంచి పేరు కలిగి ఉండడం అందరితో కలుపుగా మాట్లాడుతూ.. తాను ఎస్ఐ అన్న మాటను మరిచి అందరితో చనువుగా ఉండేవారు. ఇదా చెరువులో పడి చనిపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అనుమానాలు సైతం వ్యక్తం చేస్తూ ఉన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.